**జాకీర్ హుస్సేన్**
తబలా కళాకారుడు జాకీర్ హుస్సేన్ మరణించారు. ఆయన పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మ శ్రీలతో పాటు గ్రామీ అవార్డ్‌ను కూడా అందుకున్నారు.
**జూనియర్ ఆసియా కప్ 2024:** మహిళల హాకీ జూనియర్ ఆసియా కప్ 2024ను భారత జట్టు గెలుచుకుంది. తుదిపోరులో చైనాను భారత్ ఓడించింది.

# సామాజిక వర్గాల సంక్షేమం - అభివృద్ధి పథకాలు

గ్రూప్స్ ప్రత్యేకం
ఎకానమీ

## సమాజ అభివృద్ధి పథకం

ప్రారంభం: 1952, అక్టోబర్ 2
సహకరించిన సంస్థ: అమెరికాలోని ఫోర్డ్ ఫౌండేషన్
**ముఖ్యాంశాలు:** ఈ పథకాన్ని వీటీ కృష్ణమాచారి కమిషన్ సలహా మేరకు ప్రవేశపెట్టారు. ఎంపిక చేసిన 55 బ్లాక్‌లలో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు.

- ఈ పథకం ద్వారా గ్రామీణ సమాజ మౌలిక సదుపాయాలు, ఆర్థిక, సామాజిక పరిస్థితులను మెరుగుపరచుకోవడానికి కావాల్సిన సహాయాన్ని అందిస్తుంది.
- ప్రజలందరి భాగస్వామ్యంతో దేశ సర్వతో ముఖాభివృద్ధి సాధించడం. వ్యక్తి వికాసం ద్వారా సమాజ సంక్షేమం సాధించడం దీని ప్రధాన ఆశయం.
- స్థానిక వనరులను ఉపయోగిస్తూ అవసరమైన సాధనా సంపత్తిని, స్వచ్ఛంద సంస్థల నుంచి స్వీకరించడం.

**జాతీయ విస్తరణ సేవా పథకం**
ప్రారంభం: 1953, అక్టోబర్ 2

- ఈ పథకాన్ని సమాజ అభివృద్ధి పథకానికి అనుబంధంగా ప్రవేశ పెట్టారు.
- ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల సామాజిక ఆర్థిక జీవనాన్ని మెరుగుపరచడం. భారతదేశం మొత్తం ఈ పథకాన్ని అమలు చేశారు.
- ఈ పథకాన్ని 'సుశిక్షితులైన తోటమాలి నిర్వహించే అందమైన ఉద్యానవనమని' ఎస్‌కే డే అభివర్ణించారు.
- ఈ పథకాన్ని జవహర్‌లాల్ నెహ్రూ 'నిశబ్ద విప్లవం'గా పని చేసిందని అభివర్ణించారు.

**సాంద్ర వ్యవసాయ జిల్లాల పథకం (1960-61)**

- ఈ పథకంలో దేశంలోని 7 జిల్లాలను ఎంపిక చేశారు. ఈ జిల్లాల్లో నాణ్యమైన విత్తనాలు, రసాయనిక ఎరువులు, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పంటలను ప్రోత్సహించారు.

| రాష్ట్రం | జిల్లా |
|---|---|
| 1) ఆంధ్రప్రదేశ్ | పశ్చిమ గోదావరి |
| 2) తమిళనాడు | తంజావూరు |
| 3) బీహార్ | షాహబాద్ |
| 4) మధ్యప్రదేశ్ | రాయ్‌పూర్ |
| 5) ఉత్తరప్రదేశ్ | అలీఘర్ |
| 6) పంజాబ్ | లూధియానా |
| 7) రాజస్థాన్ | పాలి |

**సాంద్ర వ్యవసాయ ప్రాంతాల పథకం (1965)**

- సాంద్ర వ్యవసాయ జిల్లాల పథకం ద్వారా ఎంపిక చేసిన 7 జిల్లాల్లో పంట ఉత్పత్తి పెరగడంతో సాంద్ర వ్యవసాయ ప్రాంతాల పథకంలో 114 జిల్లాలను ఎంపిక చేశారు.
- ఎంపిక చేసిన జిల్లాల్లో నాణ్యమైన విత్తనాలు, రసాయనిక ఎరువులు, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా వివిధ పంటలను ప్రోత్సహించారు.

**హై ఈల్డింగ్ వెరైటీ సీడ్స్ ప్రోగ్రామ్ (నూతన వ్యవసాయ వ్యూహం) 1966**

- ఈ పథకాన్ని ఒక ప్యాకేజీ పథకంగా ప్రవేశ పెట్టారు.
- అధిక దిగుబడినిచ్చే విత్తనాలు, రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందులను సబ్సిడీ ధరలకు అందించి సంస్థాగత పరపతి రుణ సదుపాయం అందించారు. ఈ పథకాన్ని హరిత విప్లవంగా అభివర్ణించారు.
- ప్రపంచ హరిత విప్లవ పిత- నార్మన్ బోర్లాగ్
- భారతదేశ హరిత విప్లవ పిత- ఎంఎస్ స్వామినాథన్



- హరిత విప్లవం అనే పదాన్ని మొదటగా ఉపయోగించింది- విలియం గాండ్

**ఉపాధి హామీ పథకం (1972-73)**

- దేశంలో మొదటిసారి ఉపాధి హామీ పథకాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది.
- గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను కల్పించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం.

**ఇంద్ర ధనస్సు విప్లవం (రెయిన్‌బో రెవల్యూషన్)**

1) శ్వేత విప్లవం- పాల ఉత్పత్తి
2) యెల్లో రెవల్యూషన్- నూనెగింజలు (ఆయిల్ సీడ్స్)
3) బ్లూ రెవల్యూషన్- చేపల పెంపకం
4) గోల్డెన్ రెవల్యూషన్- పండ్ల ఉత్పత్తి
5) సిల్వర్ రెవల్యూషన్- గుడ్ల ఉత్పత్తి
6) బ్లాక్ రెవల్యూషన్- పెట్రోల్, డీజిల్ (క్రూడ్ ఆయిల్)
7) రౌండ్ రెవల్యూషన్- బంగాళదుంప
8) రెడ్ రెవల్యూషన్- మాంసం, టమాట
9) బ్రౌన్ రెవల్యూషన్- సుగంధ ద్రవ్యాలు
10) పింక్ రెవల్యూషన్- సముద్ర రొయ్యలు (ష్రింప్), ఆనియన్
11) గోల్డెన్ ఫైబర్ రెవల్యూషన్- జనుము
12) సిల్వర్ ఫైబర్ రెవల్యూషన్- పత్తి
13) గ్రే రెవల్యూషన్- ఎరువులు

**నోట్:** పై వాటిలో బ్లాక్, గ్రే రెవల్యూషన్ తప్ప మిగిలిన వాటిని ఇంద్ర ధనస్సు విప్లవం అంటారు.

**గ్రామీణ పనుల పథకం (1970-71)**

- క్షామ పీడిత ప్రాంతాల రైతుల ప్రయోజనం కోసం ఈ పథకాన్ని ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పన కోసం ఈ పథకం కింద చిన్న తరహా, మధ్య తరహా నీటి పారుదల, భూసార పరిరక్షణ, అడవుల పెంపకం, గ్రామీణ రోడ్ల నిర్మాణం వంటి పనులు అమలు చేశారు.
- 1973లో ఈ కార్యక్రమాన్ని క్షామ పీడిత ప్రాంతాల పథకంగా మార్పు చేసి భూ, నీటి వనరుల అభివృద్ధి, పాడి పరిశ్రమాభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యమిచ్చారు. మెట్ట భూముల్లో వ్యవసాయాభివృద్ధిగా కూడా కృషి చేశారు.

**సమగ్ర శిశు అభివృద్ధి పథకం**

- నేషనల్ పాలసీ ఫర్ చిల్డ్రన్ ఇన్ ఇండియాకు అనుగుణంగా ఈ పథకాన్ని 1975లో ప్రవేశ పెట్టారు. ప్రపంచంలోనే ఒక పెద్ద కుటుంబ, సామాజిక సంక్షేమ పథకంగా విస్తరించింది.

**పథక ముఖ్య లక్ష్యాలు**

1) భారతదేశంలోని 6 సంవత్సరాల వయసుకు తక్కువగా ఉన్న పేద పిల్లల ఆరోగ్య, పోషక స్థాయిని పెంపొందించడం
2) శిశు మరణాలను తగ్గించి పోషక విలువలను పెంచి, స్కూల్ మానేసే వారిని తగ్గించడం
3) పిల్లల ఆరోగ్యాన్ని గురించిన అవగాహన, శ్రద్ధను పెంచడానికి తల్లులను చైతన్యవంతులుగా చేయడం.

- ఈ పథకంలో కేంద్ర ప్రభుత్వ వాటా 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వ వాటా 40 శాతం.

**20 సూత్రాల పథకం**

- ఈ పథకాన్ని 1975లో ప్రవేశ పెట్టారు.
- ఈ పథకంలో మొత్తం 20 అంశాలపై ప్రాధాన్యం కల్పించి సమగ్ర అభివృద్ధి సాధించాలి.
- ఈ పథకంలో మూడు సార్లు (1982, 1986, 2006) సవరణ చేశారు.

1) పేదరిక నిర్మూలన 2) జనశక్తి
3) కిసాన్ మిత్ర 4) కార్మిక సంక్షేమం
5) ఆహార భద్రత 6) గృహవసతి
7) తాగునీరు 8) ఆరోగ్యం
9) విద్య 10) మైనారిటీ సంక్షేమం
11) మహిళా ప్రగతి
12) శిశు బాలల సంక్షేమం
13) యువశక్తిని ప్రోత్సహించడం
14) మురికివాడల అభివృద్ధి
15) గ్రామాలకు రోడ్లు
16) సామాజిక భద్రత
17) పర్యావరణ పరిరక్షణ, అడవుల భద్రత
18) గ్రామీణ విద్యుద్దీకరణ
19) వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి
20) ఈ-పరిపాలన

**కనీస అవసరాల పథకం (1975)**

- ప్రజల కనీస అవసరాలైన ఆహారం, విద్య, వైద్యం, తాగునీరు, రోడ్లు, విద్యుత్ మొదలైనవి కల్పించడం
- 30 శాతం గ్రామ ప్రజల తలసరి వినియోగ స్థాయిని పెంచాలని నిర్ణయం.

**నేషనల్ ఇన్‌స్టిట్యూట్ రూరల్ డెవలప్‌మెంట్ (1977)**

- ప్రధాన కేంద్రం- హైదరాబాద్
- గ్రామీణ ప్రాంతాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కృషి చేసే సంస్థ
- గ్రామీణాభివృద్ధిలో శిక్షణా తరగతులు, డిప్లొమా కోర్సులు, పీజీ, పీహెచ్‌డీ కోర్సులను నిర్వహిస్తుంది.

**స్వయం ఉపాధి పథకాలు**

- సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం (ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్- ఐఆర్‌డీపీ)
- ఈ పథకాన్ని 1978లో ప్రయోగాత్మకంగా 2300 బ్లాక్‌లలో ప్రారంభించారు.
- 1980, అక్టోబర్ 2న దేశ వ్యాప్తంగా అమలు చేశారు.
- గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆస్తులను సమకూర్చి వాటి ద్వారా ఇతర రంగాల్లో స్వయం ఉపాధి ఏర్పరచుకునేట్లు వారిని ప్రోత్సహించడానికి ఇంతకుముందు అమలు చేసిన కార్యక్రమాలన్నింటినీ సంఘటితపరిచి ఈ పథకాన్ని ప్రారంభించారు.
- పేదలను దారిద్ర్యరేఖకు ఎగువకు తీసుకురావడం, వ్యవసాయ రంగంలో, పశు సంవర్ధక రంగంలో ఉత్పాదకతను పెంచడం, ఉపాధి కల్పించడం ఈ పథక ఉద్దేశాలు.
- ఈ పథకంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 నిష్పత్తిలో ఖర్చులు, సబ్సిడీలను భరిస్తాయి. కేంద్ర పాలిత ప్రాంతాల్లో కేంద్రం మొత్తం ఖర్చును భరిస్తుంది. ఈ పథకం ద్వారా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న లబ్ధిదారులకు సమకూర్చే ప్రభుత్వ సహాయం, బ్యాంకులు తదితర సంస్థల నుంచి రుణాలు లభిస్తాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాన ప్రాతిపదికపై 6వ ప్రణాళిక కాలంలో ఈ పథకానికి రూ. 1500 కోట్లు కేటాయించగా 16.56 మిలియన్ల మంది లబ్ధి పొందారు. దీనిలో 6.46 మిలియన్ల మంది 39 శాతం ఎస్సీ, ఎస్టీ వారు ఉన్నారు.

**గ్రామీణ యువతకు స్వయం ఉపాధి శిక్షణ**

- దీన్ని ట్రైజం (ట్రైనింగ్ రూరల్ యూత్ సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్)గా పిలుస్తారు.
- దీన్ని 1979, ఆగస్టు 15న ఈ పథకాన్ని ప్రారంభించారు.
- దారిద్ర్య రేఖకు దిగువన ఉండి అంటే కుటుంబ వార్షికాదాయం రూ.3500 లకు తక్కువగా ఉండి 18-35 సంవత్సరాల మధ్య వయసు ఉన్న గ్రామీణ యువకులకు శిక్షణ ఇవ్వడం ఈ పథకం లక్ష్యం. తర్వాత స్వయం ఉపాధికే కాకుండా వేతన ఉపాధికి కూడా ఈ పథకాన్ని విస్తరించారు. ఈ పథకానికి అయ్యే వ్యయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ సమానంగా భరిస్తాయి.
- ఈ పథకంలో చేరిన వారికి పారిశ్రామిక, వాణిజ్య సర్వీసుల ద్వారా శిక్షణ ఇస్తారు. శిక్షణ కాలం 6 నెలల నుంచి ఒక సంవత్సరం వరకు ఉండవచ్చు.
- ఈ పథకంలో ముఖ్యంగా టైలరింగ్, ప్రింటెడ్, బైండింగ్ మొదలైన వాటిలో శిక్షణ ఇస్తారు.

**గ్రామీణ ప్రాంతాల్లో మహిళా శిశు అభివృద్ధి పథకం**

- డీడబ్ల్యూసీఆర్ఏ- డెవలప్‌మెంట్ ఆఫ్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ ఇన్ రూరల్ ఏరియాస్
- సమగ్ర గ్రామీణాభివృద్ధికి అనుబంధంగా ఈ పథకాన్ని ప్రవేశ పెట్టారు. యునిసెఫ్ వారి సహకారంతో ఈ పథకం ప్రారంభమైంది.
- గ్రామీణ స్త్రీలకు ఆర్థిక సాధికారతలో భాగంగా మహిళా గ్రూపులు ఏర్పాటు. ఒక గ్రూపులో సాధారణంగా 10-15 మంది సభ్యులు ఉంటారు.
- డ్వాక్రా గ్రూపులకు రుణాలు, గ్రూపుల ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం. ఈ పథకంలో సూక్ష్మ రుణాలు సూక్ష్మ విత్త సంస్థలు అందిస్తాయి.

**మిలీనియం వెల్స్ స్కీమ్ (ఎండబ్ల్యూఎస్- 1988)**

- చిన్న, ఉపాంత ఎస్సీ, ఎస్టీ రైతులకు ఉచితంగా 10 లక్షల బావులు తవ్వి సాగునీటి వసతిని విస్తరించడం.

**ఎస్ఐటీఆర్ఏ (సప్లయ్ ఆఫ్ ఇంప్రూవ్డ్ టూల్‌కిట్స్ ఫర్ రూరల్ ఆర్టిసియన్స్- 1992)**

- గ్రామీణ ప్రాంత వృత్తుల్లో గల వారికి మెరుగైన, ఆధునిక పనిముట్లు అందిస్తూ వారి ఉపాధి మార్గాలను మరింతగా పెంచడం కోసం ఈ పథకాన్ని ప్రవేశ పెట్టారు.

**గంగా కల్యాణ్ యోజన (జీకేవై- 1997)**

- వ్యవసాయానికి అవసరమైన సాగునీటి వసతిని కల్పించడానికి రైతుకు రుణాలను మంజూరు చేసే పథకం.

**స్వర్ణ జయంతి గ్రామ్ స్వరోజ్‌గార్ యోజన (ఎస్‌జీఎస్‌వై- 1991)**

- ఈ పథకంలో ఐఆర్‌డీపీ, ట్రైజం, డ్వాక్రా, ఎండబ్ల్యూఎస్, ఎస్ఐటీఆర్ఏ, జీకేవై పథకాలను విలీనం చేశారు.
- ఈ పథకం మహిళలే ఉన్న స్వయం సహాయక బృందాలను (50 శాతం), షెడ్యూల్డ్ కులాలు, తెగలకు (50 శాతం) చెందిన లబ్ధిదారులకే పరిమితం చేశారు. వికలాంగులకు కూడా అవకాశం కల్పించారు.
- గ్రామ పేదరిక నిర్మూలన, స్వయం సహాయక గ్రూపులకు రుణ వసతి, సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల స్థాపన, బ్యాంకుల ద్వారా స్వయం ఉపాధి రుణాలు, రైతులకు సాగునీటి వసతికి రుణాలు.
- ఈ పథకంలో కేంద్రం వాటా 75 శాతం, రాష్ట్రం వాటా 25 శాతం.

### మాదిరి ప్రశ్నలు

1. కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రధానంగా ఏ ఉద్దేశంతో ప్రారంభించారు?
   1) అక్షరాస్యత పెంపు ద్వారా ప్రజల్లో అభివృద్ధి సాధించడం
   2) ప్రజలు పాల్గొనడం ద్వారా గ్రామ సర్వతోముఖాభివృద్ధి సాధించడం
   3) స్థానిక వనరులపై సామాన్య ప్రజల నియంత్రణ పెంచడం
   4) యాంత్రిక వ్యవసాయ పద్ధతుల ద్వారా ఉత్పత్తి పెంచడం
2. స్వయం సహాయక సంఘాల సభ్యులను ఏది సంఘటితంగా ఉంచుతుంది?
   1) పొదుపు, మిత వ్యయం
   2) స్వీయ ప్రయోజనం
   3) ఇతరుల పట్ల ద్వేషభావం
   4) కులం
3. దేశంలో సామాజిక అభివృద్ధి కార్యక్రమం ఎప్పుడు ప్రారంభించారు?
   1) 1952, అక్టోబర్ 2
   2) 1957, అక్టోబర్ 2
   3) 1959, అక్టోబర్ 2
   4) 1961, అక్టోబర్ 2
4. స్వర్ణ జయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజన ప్రారంభమైన తేదీ?
   1) 01-04-1996
   2) 01-04-1997
   3) 01-04-1998
   4) 01-04-1999

**సమాధానాలు**
1-2, 2-1, 3-1, 4-4

**పన్నాల శ్రవణ్ కుమార్**
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్
